PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

బుధవారం 11-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 189 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## ఒలింపిక్స్ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం

- యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి అంతర్జాతీయ ప్రమాణాలు కల్పిస్తాం
- ఒలింపిక్స్, కామన్ వెల్త్ కోసం క్రీడాకారులకు పూర్తి సౌకర్యాల కల్పన
- క్రీడాశాఖపై సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్రెడ్డి స్పష్టీకరణ



యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి అంతర్జాతీయ ప్రమాణాలు కల్పిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వ్యాఖ్యానించారు. ఒలింపిక్స్, కామన్ వెల్త్ కోసం తెలంగాణ క్రీడాకారులకు పూర్తి సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. క్రీడాశాఖపై సచివాలయంలో సోమవారం మంత్రులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పన, అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్చించారు.

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లులు



- 1,352 పాయింట్లు పతనమైన సెన్సెక్స్... 422 పాయింట్లు తగ్గిన నిఫ్టీ - జనవరి 5 గరిష్ఠ స్థాయి నుంచి 10 శాతం పడిపోయి కరెక్షన్ జోన్ లోకి నిఫ్టీ
- పీఎస్యూ బ్యాంక్ షేర్లలో భారీ అమ్మకాలు స్వల్పంగా లాభపడిన ఐటీ రంగం

## కవితను వదలని లిక్కర్ కేసు



ఢిల్లీ మద్యం విధానం కేసులో చోటుచేసుకున్న తాజా పరిణామాలు రాజకీయంగా, న్యాయపరంగా పెను సంచలనం సృష్టిస్తున్నాయి. ఈ కేసులో ఇప్పటికే ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది.

## నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్

- బెంగాల్ పర్యటన ముగిసిన తర్వాత ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు అవకాశం
- ఐదు ప్రాంతాల్లో మొదటిసారి అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్ కాస్టింగ్
- స్థానిక పండుగలను దృష్టిలో ఉంచుకుని తేదీల నిర్ణయం



దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ను ఈ వారం ప్రకటించే అవకాశం ఉందని ఎన్నికల సంఘం వర్గాలు తెలిపాయి. అసోం, కేరళ, తమిళనాడు, బంగాల్ రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ను ప్రకటించేందుకు ఎన్నికల సంఘం సిద్ధంగా ఉందని సమాచారం. ప్రస్తుతం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలోని పూర్తి స్థాయి ఎన్నికల సంఘం బృందం బంగాల్లో పర్యటిస్తోంది.

## అనన్య రిసార్ట్లో మంత్రి కొండా సురేఖ ఆకస్మిక తనిఖీ

**సందర్శకులకు కనీస వసతులు లేకపోవటంపై ఆగ్రహం**

మహావీర్ హరిణ వనస్థలి జాతీయ పార్క్ లోని అనన్య రిసార్ట్ను రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిసార్ట్ నిర్వహణలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని పిర్యాదులు రావడంతో అధికారులతో కలిసి నిర్వహించిన ఈ తనిఖీలలో కనీస వసతులు కూడా సక్రమంగా అందించడం లేదని టాయిలెట్స్, స్విమ్మింగ్ పూల్, కాటేజీలు, కిచెన్ తదితర విభాగాల్లో నిర్వహణ చాలా నిర్లక్ష్యంగా ఉందని ఆంగ్రహం వ్యక్తం చేసారు.

## ప్రధాని మోడీ ఒక్క ఫోన్ కాల్ చాలు

- ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధానికి భరతవాక్యం ఖాయం
- యూఏఈ రాయబారి హుస్సేన్ హసన్ మీర్జా సంచలన వ్యాఖ్యలు

## సమస్యల పరిష్కారమే ధ్యేయం

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో రోల్ మోడల్గా నిలవాలి - ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామస్తులంతా కృషి చేయాలి - రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజల పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నవాబుపేట గ్రామం రోల్ డల్ గా నిలవాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతతో కాటు గ్రామంలో సమస్యల పరిష్కారానికి గ్రామస్తులంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.

## రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన కేంద్ర నిధులు సాధించాలి

- గ్రామాల అభివృద్దే రాష్ట్ర అభివృద్ధికి బాట
- బడ్జెట్లో పీఆర్ ఆర్డీకి పెద్ద పీట
- బడ్జెట్ ప్రతిపాదనలపై అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష



రాష్ట్రంలో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడం, గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధుల పాత్రను బలపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. సచివాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, శాఖకు చెందిన అన్ని విభాగాల హెచ్ఓడీలు పాల్గొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ వినియోగం, వచ్చే ఏడాది బడ్జెట్ ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చించారు. విభాగాల వారీగా అధికారులు బడ్జెట్ ప్రతిపాదనలు మంత్రికి సమర్పించగా, వాటిలో పలు మార్పులు చేయాలని మంత్రి సూచించారు.

## మావోయిస్టు గణపతి కోసం వేట

- ఏ క్షణమైన లొంగిపోయే అవకాశం లేదంటే ఎన్ కౌంటర్ ఆపరేషన్ కగార్తో కేంద్ర - ప్రభుత్వం కఠిన చర్యలు మార్చి నెలాఖరు నాటికి నక్సలిజాన్ని తుదముట్టించే నిర్ణయం - ఇప్పటికే ఎందరో ప్రాణాలు విడిచిన మావోయిస్టు అగ్రనాయకులు ఆ ఇప్పుడు గణపతి వంతు వచ్చిందంటున్న విశ్లేషకులు



దేశంలో మావోయిస్టు ఉద్యమం తెరమరుగు కానుంది. ఆపరేషన్ కగార్ తో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వేటకు మావోయిస్టు అగ్రనాయకులు ఎందరో ప్రాణాలు విడిచారు. పలువురు కీలక నాయకులు పోలీసులు,ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో మావోయస్టు పార్టీ అగ్రనేత ముప్పాళ్ల లక్షణరావు అలియాస్ గణపతి కోసం పోలీసులు వేట మొదలు పెట్టారు.

## హైడ్రాపై వెనక్కి తగ్గేదే లే

- భవిష్యత్తులో హైదరాబాద్కు వరద ముప్పు తప్పించేలా చర్యలు
- నడుముల లోతు నీళ్లలో తిరిగి ప్రజల కష్టాలను చూశాకే ఆక్రమణల తొలగింపు నిర్ణయం - నల్లచెరువు ఆనందం చూశాక.. తిట్లు ఆశీర్వాదాల్లా అనిపిస్తున్నాయి - హైదరాబాద్ నగరాన్ని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం - గెలిచిన ప్రతినిధులు ఎవరైనా సరే నియోజకవర్గ అభివృద్ధికి నిధులిస్తున్నాం

హైదరాబాద్ నగరాన్ని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని నల్లచెరువు పునరుద్ధరణ పనులను పూర్తి చేసి ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు అరికపూడి గాంధీ ఎంపీలు అధికారులు పాల్గొన్నారు.



## ఖమ్మంలో కవిత నిరవధిక నిరాహార దీక్ష

ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులకు అండగా ఉంటానని చెప్పిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత.. వారితో కలిసి నిరవధిక నిరాహార దీక్షకు దిగారు. ఖమ్మంలోని అంబేడ్కర్ భవన్లో ఆమె దీక్షకు కూర్చున్నారు

# సంపాదకీయం

## యుద్ధం ఇస్తున్న అతిచక్కని అవకాశం!

చరిత్రను గుర్తుంచుకోవటం కష్టం. మరిచిపోవటం సులభం. మంచిపనులు చేసినవాళ్లే దాన్ని గుర్తుచేస్తూ భవిష్యత్తు తరాలకు ప్రేరణగా ఉంటారు. తప్పని కచ్చితంగా తెలిసి దారుణాలకూ దురాగతాలకూ దౌర్జన్యాలకూ పాల్పడినవారు చరిత్రను తేలికగా మర్చిపోతారు. ప్రజలు దాన్ని మర్చిపోయేలానూ చేస్తారు. వ్యక్తులకైనా దేశాలకైనా ఇదే వర్తిస్తుంది. ఇరాన్‌పై బాంబులు కురిపిస్తూ, రోజుకో విధంగా యుద్ధ కారణాలను వినిపిస్తోన్న అమెరికాకు అసలు ఉన్న చరిత్రే తక్కువ. అందులోనూ మరుపు చాలా ఎక్కువ. ఎలాంటి యుద్ధ ప్రకటన లేకుండా, ఐక్యరాజ్యసమితిలో సమస్యను చర్చించకుండా, వేలాది ప్రాణాల ఉసురుపోసుకుంటూ, ఉన్మత్తతతో ఊగిపోతూన్న అమెరికా అధ్యక్షుడు.. తన చర్యల వల్ల చరిత్రలో ఒక గొప్ప అవకాశం వచ్చిందనీ దాన్ని ఇరాన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. అసలు ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం రావటానికీ, ఆ తర్వాత అది తన పదఘట్టనల కింద ప్రజాస్వామ్యాన్ని నలిపివేయడంలోనూ అమెరికా పాత్రే కీలకం. ఆ చేదు చరిత్ర ట్రంప్‌లాంటి అమెరికా పాలకులకు ఇప్పుడు గుర్తుకు రావటంలేదు. గుర్తుచేసిన వాళ్లను జాతివ్యతిరేకులుగా ముద్రలు వేస్తున్నారు.పశ్చిమాసియా దేశాలను వాటి మానాన వాటిని వదలివేస్తే అవన్నీ నిజమైన ప్రజాస్వామ్యం దిశగా కొన్ని అడుగులైనా తప్పనిసరిగా వేసేవి. కానీ చమురు సంపదలపై గుత్తాధిపత్యాన్ని నెలకొల్పుకొనే లక్ష్యంతో ప్రజాబలంతో అక్కడ ప్రభుత్వాలు ఏర్పడకుండా ముందుగా బ్రిటన్, ఆ తర్వాత అమెరికా శక్తివంచన లేకుండా పనిచేశాయి. అందుకే అమెరికా ప్రాపకంలోని పశ్చిమాసియాలో ప్రజాస్వామిక ప్రభుత్వాలూ లేవు. బహుళపార్టీలు కలిగిన రాజకీయ వ్యవస్థలూ లేవు. లౌకికవాదం ఉన్నచోట భిన్నాభిప్రాయాలకు తావు ఉంటుంది. అవి ఉన్నచోట ప్రజాస్వామ్య రాజకీయాలు ఉంటాయి. పశ్చిమాసియాలో అలాంటివి బలపడకుండా ఉండటానికి మతశక్తులకూ రాజరికాలకూ అమెరికా వెన్నుదన్నుగా నిలిచింది. ప్రజాస్వామ్యశక్తులు ఏదోవిధంగా బలపడిన చోట వాటిని నిర్వీర్యంచేసే దాకా నిద్రపోలేదు. బహుళపక్ష రాజకీయాలు ఉంటే ఆర్థిక విధానాల మంచిచెడులపై విశ్లేషణలు వస్తాయి. విదేశీ కంపెనీలు తరలించే సొమ్ముల లెక్కలు తేలుతాయి. ఈ బెడద లేకుండా ఉండాలంటే అక్కడి దేశాలను నయానో భయానో ప్రజాస్వామ్యానికి దూరంగా ఉంచాలి. 20వ శతాబ్దంలోనూ రాజరికాలనూ, నియంతృత్వాలనూ చలాయించాలని చూసే స్థానిక పాలకులకూ ఆ ధోరణి నచ్చింది.చమురు సంపదపై ఆధిపత్యం కోసం ఇరాన్‌లో ప్రజాస్వామ్యాన్ని బలిపెట్టటానికి అమెరికా ఏమాత్రం వెనుకాడలేదు. రాజరికపు అధికారాలకు కత్తెర వేయాలనే డిమాండుతో ఇరాన్ ప్రజలు 1906లోనే ఉద్యమించారు. టెహరాన్ వీధులను ఆందోళనలతో హోరెత్తించారు. ప్రజల ఒత్తిడితో ఆనాటి రాజు షా మొజాఫర్ అద్--దిన్‌కు నేషనల్ అసెంబ్లీని (పార్లమెంట్) ఏర్పాటుచేయక తప్పలేదు. కొత్త రాజ్యాంగమూ రూపొందింది. మొదటి ప్రపంచ యుద్ధానికి ముందూ ఆ తర్వాతా ఏర్పడిన అల్లకల్లోల పరిస్థితుల్లో 1921లో రెజాఖాన్ పహ్లావీ అధికారాన్ని చేపట్టి రాజుగా (షా) ప్రకటించుకున్నాడు. అప్పటికి 20 ఏళ్ల ముందే బ్రిటన్‌కు చెందిన వ్యాపారవేత్తకు ఇరాన్‌లో చమురు అన్వేషణపై గుత్తాధిపత్యాన్ని కట్టబెట్టారు. భారీగా ఉన్న చమురు నిల్వలను వెలికితీసి అమ్మటానికి ఆంగ్లో--ఇరానియన్ కంపెనీ ఏర్పడింది. పేరులో ఇరానీ ఉన్నా లాభాల్లో ఇరాన్ ప్రభుత్వానికి దక్కేది చాలా తక్కువ. అందుకే చమురు సంపదపై గుత్తాధిపత్యంతో విపరీత లాభాలను ఆర్జిస్తున్న ఆంగ్లో--ఇరానీ కంపెనీని జాతీయం చేయాలని ప్రజలందరూ కోరుకున్నారు. ఆ ప్రజాకాంక్షకు ప్రతీకగా నిలిచిన వారిలో నేషనల్ ఫ్రంట్‌కు నాయకుడైన ముహమ్మద్ మొసాద్దేగ్ ప్రముఖుడు. ప్రపంచబ్యాంకు అంటేనే అమెరికాకు అనుకూలం. అట్లాంటి ఆ బ్యాంకు ఇచ్చిన లెక్కలే చమురు దోపిడీని బట్టబయలు చేశాయి. 1914--1951 మధ్య 3.64 బిలియన్ డాలర్ల లాభాన్ని ఆంగ్లో--ఇరానియన్ కంపెనీ పొందింది. ఇరాన్ ప్రభుత్వానికి వచ్చింది 50 మిలియన్ డాలర్లు మాత్రమే. వనరులున్న దేశానికి కంటే మూడురెట్లు (1.5 బిలియన్ డాలర్లు) బ్రిటన్‌కు పన్నుల రూపంలో దక్కింది. చమురుపై గుత్తాధిపత్యాన్ని తొలగించటం ఆనాటి రాజకీయాలకు కేంద్ర బిందువైంది. మొసాద్దేగ్‌ను ప్రధానిని చేయాలని పార్లమెంట్ రెజాషాపై ఒత్తిడి తెచ్చింది. గత్యంతరంలేక దానికి ఆమోదం తెలిపారు. చమురును జాతీయం చేయాలని పార్లమెంట్ ఏకగ్రీవంగా తీర్మానించింది.

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు వాడు సభ్యులకు ఆత్మీయ సన్మానం ఘనంగా

మేకార్తి దినపత్రిక, మార్చు 10 ఇల్లంతకుంట మండల రిపోర్టర్ ఎల్ రాజు

**రాజన్న సిరిసిల్ల జిల్లా : ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీమాతా అన్నపూర్ణ ఫంక్షన్ హాల్‌లో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో**



గౌడ కులానికి చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల గౌడ సంఘం అధ్యక్షుడు గజ్జల రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుకూరి గోవర్ధన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బుర్ర నారాయణ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ సమాజానికి చెందిన ప్రజాప్రతినిధులను సన్మానించడం ఆనందదాయకమని తెలిపారు. గౌడ సమాజం ఐక్యతతో ముందుకు సాగి రాజకీయ, సామాజిక రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలని, యువత విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల గౌడ సంఘం నాయకులు, వివిధ గ్రామాల గౌడ కులస్తులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైడ్రాపై వెనక్కి తగ్గేదే లే..

హైదరాబాద్ నగరాన్ని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని నల్లచెరువు పునరుద్ధరణ పనులను పూర్తి చేసి ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు అరికపూడి గాంధీ ఎంపీలు అధికారులు పాల్గొన్నారు. గతంలో ఈ ప్రాంత ఎంపీగా ఉన్నప్పుడు నిధుల కొరత వల్ల చేయలేకపోయిన అభివృద్ధిని ఇప్పుడు ముఖ్యమంత్రి హోదాలో నూటికి నూరు శాతం పూర్తి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా గెలిచిన ప్రతినిధులు ఎవరైనా సరే మల్కాజగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని ప్రకటించారు. హైడ్రా చేపట్టిన ఆక్రమణల తొలగింపుపై వస్తున్న విమర్శలను సీఎం రేవంత్ రెడ్డి తిప్పికొట్టారు. చెరువుల పునరుద్ధరణ వల్ల భవిష్యత్తులో వరద ముప్పు తప్పుతుందని ఆయన పేర్కొన్నారు. చెరువులు నాలాలు ఆక్రమించడం వల్లే చిన్న వర్షానికే కాలనీలు మునిగిపోయి ప్రజల ఆస్తులు సర్టిఫికేట్లు నీళ్లపాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాను నిజాంపేట వంటి ప్రాంతాల్లో నడుముల లోతు నీళ్లలో తిరిగి ప్రజల కష్టాలను చూశానని గుర్తు చేశారు. ఆక్రమణల తొలగింపులో నివాసాలు కోల్పోయిన అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఏ పేదవాడిని ఇబ్బంది పెట్టడం ప్రభుత్వ ఉద్దేశం కాదని స్పష్టం చేశారు. నగరంలోని చెరువులను కేవలం నీటి వనరులుగానే కాకుండా ఆర్థిక కేంద్రాలుగా మార్చాలని ముఖ్యమంత్రి సూచించారు. చెరువుల గట్టున మహిళా స్వయం సహాయక సంఘాలకు షాపులు కేటాయించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సాయంత్రం వేళ వాకింగ్కు వచ్చే ప్రజలకు పాలు కూరగాయలు నిత్యావసర వస్తువులు అక్కడే దొరికేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పిల్లలు రోడ్ల మీద ఆడుకుంటూ ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ప్రతి చెరువు వద్ద ప్లే గ్రౌండ్లు స్కేటింగ్ కోర్టులు నిర్మించాలని ఆదేశించారు. కూకట్పల్లిలోని సున్న చెరువు పాత్సాగర్ తుమ్మిడికుంట వంటి చెరువులన్నింటినీ ఇదే తరహాలో పునరుద్ధరిస్తామని వెల్లడించారు. ఢిల్లీలో కాలుష్యం బెంగళూరులో ట్రాఫిక్ ముంబైలో వరదలు వంటి సమస్యలు పాలకుల దూరదృష్టి లోపం వల్లే వచ్చాయని రేవంత్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్కు అలాంటి పరిస్థితి రాకూడదనే మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు తెలిపారు. అహ్మదాబాద్లో సబర్మతి రివర్ ఫ్రంట్ మాదిరిగానే మూసీ నదిని ప్రక్షాళన చేసి తీరుతామన్నారు. దీనివల్ల ఎవరైనా ఇళ్లు కోల్పోతే వారికి నష్టపరిహారం అందిస్తామని లేదా ఇళ్లు కట్టించి ఇస్తామని భరోసా ఇచ్చారు. అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలని అప్పు తెచ్చైనా సరే నగర ప్రక్షాళనకు నిధులు కేటాయిస్తానని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

# కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు సింఘ్వీ సంపాదన రోజుకు రూ.కోటి!

హైదరాబాద్ సుప్రీంకోర్టులో ఆయన ఓ ప్రముఖ న్యాయవాది. మంచి లాయర్ అయితే కోట్లు సంపాదిస్తాడని అంటారు. కానీ అభిషేక్ మను సింఘ్వీ విషయంలో ఇది అక్షరాల నిజం. తెలంగాణ నుంచి రాజ్యసభ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సింఘ్వీ అఫిడవిట్ చూస్తే ఆ విషయం స్పష్టమవుతుంది. ప్రతి రోజూ 80లక్షల నుంచి కోటి రూపాయలు తన సంపాదనగా ఉన్నట్లు వెల్లడించారు. ఎలాంటి దాపరికం లేకుండా పారదర్శకంగా ప్రతి విషయాన్ని పొందుపరిచిన అభిషేక్ మను సింఘ్వీ తనకు, తన కుటుంబానికి దాదాపు రూ.2558 కోట్లు విలువ చేసే స్థిరచరాస్తులు ఉన్నట్లు నామినేషన్ అఫిడవిట్లో వెల్లడించారు. అందులో పలు ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు. అభిషేక్ మను సింఘ్వీ దిల్లీలో పుట్టి పెరిగారు. ఆయన సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఎకనామిక్స్ ఆనర్స్ విద్యనభ్యసించిన తర్వాత ఇంగ్ల విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ విద్యను పూర్తి చేసి, 1986లో పీహెచ్ సాధించారు. అక్కడితో ఆగలేదు. 1987లో హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఒక ప్రత్యేక కోర్సును చేశారు. ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యాసంస్థలైన కేంబ్రిడ్జ్, హార్వర్డ్ రెండు విశ్వవిద్యాలయాల్లో చదివిన సింఘ్వీ వృత్తిరీత్యా సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదిగా స్థిరపడ్డారు. దేశంలో రాజ్యాంగంపై మంచి పట్టున్న, పేరు ప్రఖ్యాతులు కలిగిన న్యాయ నిష్ణాతుల్లో ఆయన ఒకరుగా చెప్పవచ్చు.కేంబ్రిడ్జ్ నెలకు రూ. 30కోట్ల సంపాదన : తెలంగాణ నుంచి ఎమ్మెల్యేల కోటా కింద రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సింఘ్వీ అఫిడవిట్ పరిశీలిస్తే 2020-21లో ఆయన ఆదాయం రూ.158 కోట్లు, 2021-22 ఆర్థిక ఏడాది అది రూ.568 కోట్లు ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్న సింఘ్వీ రూ.290 కోట్లకు ఎగబాకింది. 2022-23లో రూ.359 కోట్లుకు చేరింది. 2023-24లో రూ.333 కోట్లు. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా రూ.374 కోట్ల ఆదాయం ఉన్నట్లుగా ఐటీ రిటర్న్ చూపించారు. సగటున ఆయన రాబడిని లెక్క వేస్తే ప్రతి నెలా 25 నుంచి 30 కోట్లు. ప్రతి రోజూ దాదాపు 80 లక్షల నుంచి కోటి రూపాయలు. ఇది ఒక న్యాయవాది సంపాదన. న్యాయవాది వృత్తి, పెట్టుబడుల రాబడి, ఎంపీ పెన్షన్ ఇవన్నీ కలిపితే వచ్చిన మొత్తం ఇది. ఇక ఆయన భార్య అనితా సింఘ్వీ గజల్, సూఫీ గానంలో నిపుణురాలు. ఆమె కూడా 2024-25లో 4.67 కోట్లు సంపాదించారు. సంగీతం ఇక్కడ కోట్లు తెచ్చిపెడుతున్నట్లు ? రిటర్న్ చూస్తే స్పష్టమవుతోంది. అత్యంత విలువైన భవనాలు : దిల్లీలో అత్యంత ధనవంతులు నివాసం ఉండే ప్రీమియమ్ ప్రాంతాల్లో సింఘ్వీ భార్య అనితా సింఘ్వీ పేరుతో నాలుగు ఆస్తులు ఉన్నాయి. సందర్ నగర్ ఫ్లాట్, నీతి బాగ్ లో 50 శాతం వాటా ఉన్న ఇల్లు, 14 జోర్ బాగ్, 30 గోల్ఫ్ లింక్స్. ఈ నాలుగింటి మొత్తం మార్కెట్ విలువ రూ. 333కోట్లుగా చూపించారు. సింఘ్వీ స్వయంగా కూడా నీతి బాగ్, సందర్ నగర్ ప్రాపర్టీలు కలిగి ఉన్నారు, వాటి విలువ 55 కోట్లుగా పేర్కొన్నారు. ముంబయి సమీపంలో అలీబాగ్ దగ్గర ఒక ఎకరం వ్యవసాయ భూమి, హిందూ అవిభక్త కుటుంబం పేరిట ఢిల్లీ సమీపంలో 2.5 ఎకరాల భూమి ఉన్నట్లు పేర్కొన్న ఆయన స్థిరాస్తుల మొత్తం విలువ రూ.453 కోట్లుగా వెల్లడించారు.సింఘ్వీ మొత్తం చర, స్థిరాస్తులు ఎంతంటే? : సింఘ్వీ అఫిడవిట్లో పొందుపరచిన వివిధ పెట్టుబడులను పరిశీలిస్తే ఆయన ఒక్క చోట మాత్రమే డబ్బు పెట్టుబడి పెట్టే వ్యక్తి కాదని స్పష్టమవుతోంది. షేర్ మార్కెట్లో లిస్టెడ్ కంపెనీల్లో రూ. 190 కోట్లు, అనిస్టెడ్ కంపెనీల్లో రూ. 33 కోట్లు మ్యూచువల్ ఫండ్స్లో రూ. 197 కోట్లు ప్రత్యేక ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్మెంట్ ఫండ్స్లో రూ.203 కోట్లు పోర్ట్ఫోలియో మేనేజ్మెంట్ సర్వీస్ లో మరో రూ.140 కోట్లు పెట్టుబడి పెట్టారు. అవి మాత్రమే కాకుండా బిట్కాయిన్, క్రిప్టో కరెన్సీలో కూడా రూ.8.17 కోట్లు పెట్టుబడి పెట్టారు. అంతేకాదు ఇంట్లో గోడలకు వేలాడే పెయింటింగ్స్, కళాఖండాల విలువ రూ.25.60 కోట్లుగా పేర్కొన్నారు. లండన్లో ఐసీఐసీఐ బ్యాంకులో విదేశీ ఖాతాలు కూడా ఉన్నాయి. ఇక భార్య అనితా సింఘ్వీ పెట్టుబడులు చూస్తే పోర్ట్ఫోలియో మేనేజ్మెంట్ సర్వీస్లో మాత్రమే రూ.293 కోట్లు ఉన్నాయి. ఆమె మొత్తం చరాస్తులు రూ.568 కోట్లుగా పేర్కొన్నారు. సింఘ్వీ రూ.1536 కోట్ల చరాస్తులు కలిగి ఉన్నట్లు అఫిడవిట్లో వెల్లడించారు. కుటుంబం మొత్తం చర, స్థిరాస్తులు కలిపితే దాదాపు రూ. 2558కోట్లు ఉందని స్పష్టమవుతోంది. కేసుల వివరాలు ఇవే : సింఘ్వీ తనపై క్రిమినల్ కేసు పెండింగ్ ఉన్నట్లు అఫిడవిట్లో పేర్కొన్నారు. 2010-11 నుంచి 2012-13 సంవత్సరాలకు సంబంధించి ఆదాయపు పన్నుశాఖ జోధ్పూర్ కోర్టులో కేసు దాఖలు చేసింది. ఖర్చులు పెంచి చూపించి ఆదాయపు పన్ను ఎగవేశారని తన పిటిషన్లో ఆరోపించింది. కానీ ఆ కేసులో ఇప్పటి వరకు ఎటూ తేలలేదు. పెండింగ్ ఉంది. 2014లో రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన స్టే ఇప్పటికీ అమలులో ఉంది. ఆయన ఎలాంటి నేరంలోనూ శిక్ష అనుభవించలేదు. ఇక అప్పులు, బకాయిల విషయానికి వస్తే అప్పు ఒక్క రూపాయి కూడా లేదు. ప్రభుత్వానికి బకాయి కూడా లేదు. దిల్లీలో లోధీ ఎస్టేట్లో ప్రభుత్వ బంగ్లా వాడుతున్న తాను అద్దె, విద్యుత్, నీరు ఆయన ఏ బకాయీ లేనట్లు రాజ్యసభ సెక్రటేరియట్ ధ్రువీకరించింది. ఇవీ రాజ్యసభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సింఘ్వీ పేరున ఉన్న స్థిర చరాస్థుల విలువ సింఘ్వీ పేరున చరాస్తుల విలువ రూ.1536 కోట్లు ఆయన భార్య పేరున చరాస్థుల విలువ రూ. 568 కోట్లు హెచ్ యుఎఫ్ విభాగంలో చరాస్తుల విలువ రూ.51లక్షలు స్థిరాస్తుల విలువ : సింఘ్వీ పేరున స్థిరాస్తుల విలువ రూ.60 కోట్లు ఆయన భార్య అనిత పేరున స్థిరాస్థుల విలువ రూ.333 కోట్లు హెచయ్యు ఎఫ్ పేరు చరాస్తుల విలువ రూ. 60 కోట్లు సింఘ్వీ పేరున మొత్తం ఆస్తుల విలువ రూ.1596 కోట్లు ఆయన భార్య అనిత పేరు మొత్తం ఆస్తుల విలువ రూ.901 కోట్లు హెచయ్యు ఎఫ్ పేరు మొత్తం ఆస్తుల విలువ రూ.60.51 కోట్లు మొత్తం సింఘ్వీ ఆస్తుల విలువ రూ. 2558.24 కోట్లు

# మావోయిస్టు గణపతి కోసం వేట...

హైదరాబాద్: దేశంలో మావోయిస్టు ఉద్యమం తెరమరుగు కానుంది. ఆపరేషన్ కగార్ తో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వేటకు మావోయిస్టు అగ్రనాయకులు ఎందరో ప్రాణాలు విడిచారు. పలువురు కీలక నాయకులు పోలీసులు, ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో మావోయిస్టు పార్టీ అగ్రనేత ముప్పాళ్ల లక్షణరావు అలియాస్ గణపతి కోసం పోలీసులు వేట మొదలు పెట్టారు. ఇటీవల లొంగిపోయిన పలువురు అగ్రనేతలు ఇచ్చిన సమాచారం మేరకు ఆయన నేపాల్లో ఉన్నట్లు ప్రచారం సాగింది. దీంతో ఆయన కోసం తెలంగాణ పోలీసులు నేపాల్ లో ఉన్నాడని, పోలీసులకు టచ్ కి వచ్చాడని, ముఖ్యమంత్రి ఎదుట లొంగిపోతాడని ఒక్కటే ప్రచారం సాగింది. అయితే ఇంతవరకు ఆయన ఆచూకీ మాత్రం లభ్యం కాలేదు. దేశంలో మావోయిస్టు పార్టీ తుడిచిపెట్టుకుపోయిందని భావిస్తున్నప్పటికీ నలభై ఐదేండ్లుగా దేశంలోని పలు రాష్ట్రాల్లో విస్తరించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కొరకరాని కొయ్యగా మారిన గణపతి దొరికితేనే మావోయిస్టు ఉద్యమానికి తెరపడినట్లని ప్రభుత్వాలతో పాటు, పోలీసులు భావిస్తున్నారు. దీంతో గణపతి ఆచూకీ కోసం వేట సాగిస్తున్నారు. మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టు పార్టీని లేకుండా చేస్తామని ప్రకటించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఇటీవల ఢిల్లీలో జరిగిన సమావేశంలో గణపతి గురించి ప్రత్యేకంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఇటీవల మావోయిస్టు పార్టీ అగ్రనాయకత్వం అంతా కూడా తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయిన క్రమంలో గణపతిని కూడా లొంగిపోయేలా చూడాలని తెలంగాణ పోలీసులకు అమిత్ షా సూచించారని సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి కూడా గణపతి లొంగిపోవాలని కోరడంతో పాటు ఆయనకు పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆయన ఆచూకీకోసం తెలంగాణ పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. పీపుల్స్ వార్ నుంచి మావోయిస్టు వరకు.. కాగా, అనారోగ్యం, వృద్ధాప్యం కారణంగా 2018లో మావోయిస్టు నాయకత్వం నుంచి స్వచ్ఛందంగా వైదొలిగిన ఆయన అప్పటి వరకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా ఉన్నారు. కొండపల్లి సీతారామయ్య నుంచి నాయకత్వాన్ని చేజిక్కించుకున్న గణపతి సుమారు నాలుగున్నర దశాబ్దాల పాటు పార్టీ కార్యదర్శిగా పనిచేశారు. జగిత్యాల జైత్రయాత్ర, రైతాంగ పోరాటాలతో సీపీఐ ఎంఎల్ పీపుల్స్వార్గా మొదలైన మావోయిస్టు ఉద్యమం ఆ తర్వాత మరికొన్ని వామపక్ష పార్టీల విలీనంతో సీపీఐ మావోయిస్టు పార్టీగా రూపాంతరం చెందింది. తెలంగాణ భూస్వామ్య వ్యతిరేక పోరాటం నుంచి పురుడుపోసుకున్న మావోయిస్టు పార్టీ 12 దేశంలోని రాష్ట్రాల్లో వేళ్లూనుకుపోయింది. మావోయిస్టు ఉద్యమం గణపతి కనుసన్నల్లోనే దేశవ్యాప్తంగా విస్తరించింది. నాయకత్వంలో వేలాది మంది మావోయిస్టులు ఉద్యమంలో భాగమవ్వగా జనాతన సర్కార్ పేరుతో ప్రత్యమ్నాయ పాలనను కూడా గణపతి నేతృత్వంలోనే కొనసాగింది. ఆయన నాయకత్వం నుంచి తప్పుకుని సంబాళ్ల కేశవరావుకు అప్పగించినప్పటికీ పార్టీకి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడంలో గణపతిదే తుది నిర్ణయం. అయితే ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టు ఉద్యమ నిర్మూలనకు నడుం బిగించడంతో ఎందరో అగ్రనాయకులు ఆ ఆయన అశువులు బాశారు. ఇక తప్పనిసరి పరిస్థితుల్లో మిగిలిన నాయకత్వమంతా లొంగుబాటు బాట పట్టక తప్పలేదు. ఇక ఇపుడు గణపతి వంతు వచ్చింది.నేపాల్లోనే ఉన్నాడా? : మావోయిస్టు పార్టీని 12 రాష్ట్రాలకు విస్తరించి ఎన్నో బలమైన ఆపరేషన్లకు నాయకత్వం వహించిన గణపతి వయసు ప్రస్తుతం 77 సంవత్సరాలు. దీంతో ఆయన అడవుల్లో తరుచుగా నడవటం, షెల్టర్లు మార్చడం, శతృవు బారి నుంచి తప్పించుకోవడం అంత ఈజీ కాదు. ఈ నేపథ్యంలో ఆయనను పార్టీ నాయకత్వం నేపాలు పంపినట్లు తెలుస్తోంది. అక్కడే ఆయన విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. వరుస ఎన్ కౌంటర్ల నేపథ్యంలో అగ్రనాయకులను కోల్పోయిన మావోయిస్టు పార్టీ గణపతితో టచ్లో ఉందా? లేదా అనేది ప్రస్తుతం లొంగిపోయిన వారి నుంచి సమాచారం రావలసి ఉంది. దీనికోసం ఇటీవల లొంగిపోయిన అగ్రనేతల నుంచి సమాచారం సేకరించే పనిలో పడ్డారు పోలీసులు. ప్రస్తుతం లొంగిపోయిన వారిలో ఆయనకు వ్యక్తిగత గన్మెన్లుగా, సహాయకులుగా పనిచేసిన వారు కూడా ఉండటంతో వారి నుంచి సమాచారం సేకరిస్తున్నారు.

# ఎన్ఈపీ అమలుతో విద్యను వ్యాపారం చేయొద్దు

**– ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని అమలు చేయాలి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్**

మేకార్తి దినపత్రిక,10 హైదరాబాద్
రాష్ట్రంలో ఉన్నత విద్యలో నూతన విద్యావిధానం (ఎన్ఈపీ–2020) అమలు పేరుతో విద్యను వ్యాపారం చేయొద్దనీ,వాణిజ్యీకరణ దిశగా నెట్టొద్దని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.ప్రజా విద్యారంగాన్ని బలోపేతం చేసే ప్రత్యామ్నాయ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రజినీకాంత్,కార్యదర్శి టి నాగరాజు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్రంలో ఎన్ఈపీ అమలు ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేయడం ఆందోళనకరమని తెలిపారు.విద్యా వ్యవస్థను సమానత్వం,ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం అనే విలువలపై నిర్మించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కానీ ఎన్ఈపీ–2020 మాత్రం విద్యను కార్పొరేట్ ప్రయోజనాలకు అనుగుణంగా మార్చే ప్రమాదకర మార్గాన్ని సూచిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇలాంటి విద్యావిధానం కాంగ్రెస్ నాయకత్వంలో ప్రభుత్వం అమలుకు పూనుకోవడం దుర్మార్గపు చర్య అని విమర్శించారు. ఎన్ఈపీ–2020 అమలు పేరుతో మల్టిపుల్ ఎంట్రీ–ఎగ్జిట్,నాలుగేండ్ల డిగ్రీ,అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ వంటి విధానాలను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థుల విద్యా ప్రయాణాన్ని అస్థిరంగా మార్చే ప్రయత్నం జరుగుతుందని పేర్కొన్నారు.మధ్యలో ఎగ్జిట్ అనే పేరుతో విద్యార్థులను బయటకు నెట్టే విధానమే ఇందులో దాగి ఉందని తెలిపారు.పేద,గ్రామీణ, అట్టడుగు వర్గాల విద్యార్థులు ఆర్థిక ఒత్తిడితో చదువు మధ్యలో వదిలేయాల్సిన పరిస్థితులు మరింత పెరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ఈ విధానం విద్యార్థులకు అవకాశాలను పెంచేలా కాకుండా అసమానతలను పెంచేలా పనిచేస్తుందని తెలిపారు.పేద, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు,ఫీజు



రీయింబర్స్‌మెంట్ పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు.ప్రభుత్వ హాస్టళ్లను,మెస్ సౌకర్యాలను మెరుగుపరచాలని సూచించారు.ప్రతి విద్యార్థికీ విద్య హక్కు అనే భావనతో సమాన అవకాశాలను కల్పించాలని తెలిపారు. రాష్ట్రంలో ఎన్ఈపీ అమలు చేయడానికి ముందు విద్యార్థి సంఘాలు,ఉపాధ్యాయ సంఘాలు,విద్యావేత్తలు,ప్రజా సంస్థలతో విస్తృత చర్చలు జరపడం అవసరమని పేర్కొన్నారు.ప్రజాస్వామ్య చర్చలు లేకుండా విద్యా విధానాలను బలవంతంగా రుద్దడం హానికరమని తెలిపారు.ఎన్ఈపి అమలైతే అణగారిన వర్గాలు విద్యకు దూరమై ఫీజులు భారీగా పెరుగుతాయని పేర్కొన్నారు.ప్రజాపాలన పేరుతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేయొద్దని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఈపీ–2020 అమలు ప్రక్రియను తక్షణమే నిలిపేసి ప్రజా విద్యను బలోపేతం చేసే ప్రత్యామ్నాయ విధానంపై చర్చలు ప్రారంభించాలని కోరారు.లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను ఐక్యం చేసి ఉద్యమాలను నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

# కథల పోటీల ప్రశంసా పత్రాలు అందుకున్న అర్జునపట్ల పాఠశాల విద్యార్థులు.

.

**– కథా రచన లు సృజన ను ఆలోచనా శక్తి నీ పెంచుతాయి.**

మేకార్తి దినపత్రిక మార్చి 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



ప్రతి ఏడాది లాగే ఈ సంవత్సరం కూడా ఉగా ది జిల్లా స్థాయిబాలల కథల పోటీలు నిర్వహిస్తున్న సుగుణ సాహితీ సమితి సిద్దిపేట వారి చే అర్జునపట్ల పాఠశాల నుండి 27 మంది విద్యార్థులచే ఉపాధ్యాయుడు రామచంద్రమూర్తి స్వీయ శిక్షణ లో రాసిన కథలకు ప్రత్యేక ప్రశంసలతో పాటు.. పత్రాలు అందచేయగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లో ఇన్చార్జి హెచ్ఎం దర్శన్ రెడ్డి చేతుల మీదుగా బాల కథా కవులకు అందచేసారు. కథా రచన వల్ల పిల్లల్లో మేధా శక్తి సృజనాత్మకత ఆలోచన పటిమ పెరుగుతాయని శిక్షకుడు మూర్తి అన్నారు.. ఈ సంవత్సరం మొత్తంలో విద్య.. విద్యేతర పోటీల్లో విద్యార్థులను తీర్చి దిద్దుతున్న ఉపాద్యాయుడు. ఏం ఆర్ మూర్తి నీ తల్లిదండ్రులు.. ఉపాధ్యాయులు. ప్రశంసలతో ముంచెత్తారు.. అభినందనలు తెలిపారు సర్పంచ్ ఉప సర్పంచ్ లు శుభాకాంక్షలు అందచేసిన ఈ ప్రశంసా పత్రాలు వితరణ లో. కులకర్ణి సరిత మల్లికార్జున్ షాదు లా 27 మంది విద్యార్థులు పాల్గొన్నారు...

# నిరుపయోగ వస్తువులు, పరికరాలు తొలగించాలి





**– ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలి**
**– రికార్డులు, ఫైళ్లు నిబంధనల ప్రకారం భద్రపరచాలి**
**– కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**– ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐడీఓసీలో ప్రతి అంతస్తులోని కార్యాలయం తనిఖీ**

మేకార్తి దినపత్రిక, మార్చి -10 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి
ప్రతి ప్రభుత్వ కార్యాలయం నిరుపయోగ వస్తువులు, పరికరాలు తొలగించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం స్వచ్ఛత .. పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై తనిఖీ చేశారు.గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ లోని నీటి పారుదల శాఖ, ఈఈ పీ ఆర్, ఆర్ అండ్ బీ, బీసీ సంక్షేమ శాఖ, డీటీ సీపీఓ, కార్మిక శాఖ, భూగర్భ శాఖ, డీఆర్ డీఓ, మైనింగ్, సీపీఓ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ, ఎక్సైజ్, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పౌర సరఫరాల శాఖ, ఉపాధి కల్పన శాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా పంచాయతీ ఆఫీస్, ట్రెజరీ శాఖ, ఏవో ఆఫీస్, డీపీఆర్ఓ, సంక్షేమ శాఖ తదితర కార్యాలయాలను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి తనిఖీ చేశారు. ఆయా కార్యాలయాల్లోని వివిధ గదుల్లో ఉన్న ఫర్నిచర్, ఫైల్స్, రికార్డులు, సామగ్రి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతి జిల్లా శాఖ కార్యాలయం, మండలాల్లోని కార్యాలయాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యాలయంలోని ఫైళ్లు, రిజిస్టర్లు స్టోర్ రూమ్ లా సిద్ధం చేయాలని, నిబంధనల ప్రకారం భద్రపరచాలని స్పష్టం చేశారు. అనవసరమైనవి తొలగించాలని సూచించారు. కార్యాలయం ఆవరణలోని నిరుపయోగ వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు తొలగించాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న కుండీల్లో మొక్కలు పెట్టించాలని కలెక్టర్ తెలిపారు. పరిశీలనలో కలెక్టరేట్ ఏవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సి.సి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ....



మేకార్తి దినపత్రిక మార్చి10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
మద్దూర్ మండలం సలాఖపూర్ లో జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో ఈజిఎస్ లో రూ.15లక్షల నిధులతో చేపట్టిన సి సి రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ గడిపె మౌనిక అనిల్ కుమార్ భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు.గ్రామస్థుల సహకారంతో గ్రామాన్ని అభివృద్దిపథంలో తీసుకెళ్ళనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెట్టె ఐలయ్య మాజీ సర్పంచ్ వంగ భాస్కర్ రెడ్డి వార్డు సభ్యులు మౌనిక–శ్రీకాంత్ రాజు ప్రసాద్ నిర్మల–బిక్షపతి బాల్ రెడ్డి సోనియా చంద్రవ్వ బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి మండల నాయకులు బియ్య రమేష్ కార్యదర్శి అశోక్ మాజీ వార్డు సభ్యులు గ్రామస్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

# పశువుల సంరక్షణకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**– కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**– చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో పశువులకు టీకాల పంపిణీ**
**– ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పనుల పరిశీలన**




మేకార్తి దినపత్రిక మార్చి -10 చందుర్తి
పశువుల సంరక్షణకు పెంపకందారులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమాన్ని పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాల కేంద్రం ఆవరణలో మంగళవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై ప్రారంభించారు. పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పాల కేంద్రాన్ని పరిశీలించి గ్రామంలో ఎన్ని పాడి పశువులు ఉన్నాయి? ఎన్ని లీటర్ల పాలు వస్తాయి? ఎక్కడ విక్రయిస్తారు అనే వివరాలను పాల కేంద్రం నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.అలాగే ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామంలో కొనసాగుతున్న పనులపై ఆరా తీశారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రోగాల బారిన పడిన పాడి పశువులు పాలు తక్కువ ఇస్తాయని వివరించారు. పాలు, పాల ఎగుమతుల పై ఆ ప్రభావం పడుతుందని స్పష్టం చేశారు. పెంపకందారులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంటుందని తెలిపారు. పెంపకందారులు తమ జీవాల ఆరోగ్య సంరక్షణ, ఆర్థికంగా నష్ట పోకూడదనే ఉద్దేశంతో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రభుత్వం ఉచితంగా వేయిస్తుందని పేర్కొన్నారు. పెంపకందారులు ముందస్తుగా టీకాలు వేయించి.. ఆ రోగాల బారి నుంచి తమ జీవాలను రక్షించాలని సూచించారు. అన్ని పాడి పశువులు, ఎద్దులు, దూడలకు పశువుల పెంపకందారులు, రైతులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, జిల్లాలో 97 వేల జీవాలు ఉన్నాయని, పశు వైద్య డాక్టర్లు, సిబ్బంది 26 టీమ్ లుగా ఏర్పడి వచ్చే నెల ఏప్రిల్ 9వ తేదీ వరకు టీకాలు వేస్తారని తెలిపారు.ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలిలో భాగంగా 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో జిల్లాలోని అన్ని గ్రామాలు, రెండు మున్సిపాలిటీల్లో పారిశుధ్య పనులు చేపడుతున్నారని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి .. గృహ ప్రవేశానికి సిద్దం చేయాలని ఆదేశించారు. మహిళా సమాఖ్య భవనాల నిర్మాణ పనులు వేగంగా పనులు చేపట్టి.. జూన్ 2వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి ఆధ్వర్యంలో యువతకు 5కే రన్, ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో జాబు మేళాలు చేపడుతారని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ, విద్యాశాఖ, అటవీ శాఖ, డీఆర్డీఓ వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక లో భాగంగా చేపడుతున్న పనుల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.గాలికుంటు వ్యాధి బారిన పడిన జీవాల శరీర ఉష్ణోగ్రత 104 ఫ్ – 1060 ఫ్ పెరిగి పశువులు నీరసించి పోతాయని, పాల దిగుబడి గణనీయంగా తగ్గిపోతుందని, వాటి నోరు అలాగే గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడి, 24 గంటల్లో చితికిపోయి పొక్కులు, పుండ్లుగా మారి నొప్పి వలన పశువులు మేత నీరు తీసుకోక నీరసించి చనిపోయే ప్రమాదం ఉందని పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి తెలిపారు. పశువుల పాకలను శుభ్రంగా ఉండాలని సూచించారు. టీకాలు వేసి గుర్తింపు కొరకు చెవి పోగు వేయించి ఆ వివరాలు భారత్ పశుధాన్ యాప్ లో నమోదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దూది మనీషా, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఎంపీడీఓ రాధ, పశు వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాణి స్కూల్ దుబ్బాకలో అగ్నిమాపక శాఖ వారు అవగాహన కార్యక్రమం

మే కార్తి దినపత్రిక సిద్దిపేట రూరల్ రిపోర్టర్ పుల్లసాగర్





ఈరోజు దుబ్బాక పట్టణంలోని శ్రీవాణి హైస్కూల్లో అగ్ని మపక శాఖ వారు విద్యార్థుల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిబ్బంది ఏ ఎస్ ఐ నరేష్ విద్యార్థులకు మంటలు చెరరేగినప్పుడు ఎలా రక్షణ పొందాలో ప్రత్యక్ష పద్ధతిలో చూపించడం జరిగింది . మంటలు ఎక్కువగా వచ్చినప్పుడు సిలిండర్ బుడ్డి ఉపయోగించే విధానం తెలియజేశారు ఇంట్లో అని బయటకాని జరిగినప్పుడు తగిన చర్యలు తీసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సాగర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు తెలుసుకోవడం వల్ల జరగబోయే ప్రమాదాలను ఎదుర్కోవచ్చన్నారు ప్రతి విద్యార్థి కూడా బాగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జి శ్రీకాంత్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# నేటి మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక సావిత్రి భాయి పూలే.

- సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయ్ పూలే వర్ధంతి వేడుకలు.



మేకార్తి దినపత్రిక మార్చి 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

నేటి మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక సావిత్రి భాయి పూలే అని, ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతిని పురస్కరించుకుని చేర్యాల పట్టణంలో అంగడి బజారు సమీపంలో సీపీఐ నాయకులు ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘ సంస్కర్త, స్త్రీ విద్యకు మార్గదర్శి సావిత్రిబాయి త్యాగనిరతిని, వ్యక్తిత్వ వికాసాన్ని ప్రతి మహిళ అలవర్చుకోవాలన్నారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకువెళ్తున్నారంటే అది సావిత్రిభాయి ఆనాడు వేసిన సాహసోపేతమైన పోరాటంతోనే సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కార్యవర్గ సభ్యులు పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, మహిళా సమాఖ్య నాయకురాలు సుంకోజు రజిత, బింగి పోషయ్య, వెలుగల మల్లయ్య, అందె యాదవ్వ, మల్లవ్వ, కవిత, లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా వైద్య శిబిరం



మేకార్తి దినపత్రిక మార్చి 10 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లాగంభీరావుపేట మండల కేంద్రంలో లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా లింగన్నపేట గ్రామ సర్పంచ్ పిట్ల ఎల్లం ఉప సర్పంచ్ అబ్బరవేణి నర్సింలు మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల డాక్టర్లు ఆర్తో గైనిక్ ఆప్తాం పీడియాట్రిక్ డెంటల్ జనరల్ మెడిసిన్ డాక్టర్లు మొత్తం 335 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగింది మరియు 126 మందిని పెద్ద ఆస్పత్రికి రిఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగన్నపేట వైద్యాధికారి డాక్టర్ అభినయ్ ఎమ్మార్వో మారుతి రెడ్డి సి హెచ్ ఓ రమేష్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు






మేకార్తి దినపత్రిక, మార్చ్ 10 ప్రతినిధి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దమ్మన్నపేట యందు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయనైనదని ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతిలో 100% ఉత్తీర్ణతో పాటు 10 జి పి ఎ సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు విద్యార్థులు నృత్యాలతో అలరించారు ఇట్టి కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులకు ఆరే శంకర్ బాబు శోభ దంపతుల కుమారుడు ఆరే గణేష్ పరీక్షల సామాగ్రి ( పరీక్షల ప్యాడు నాలుగు పెన్నులు స్కేల్ ఎరైజర్ హాల్ టికెట్ కవర్ ) తదితరాలు అందజేయనైనది ఈ సందర్భంగా వారికి పాఠశాల పక్షాన కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోయన్న నారాయణ తాదురి సంపత్ కుమార్ మరేపల్లి రాజు గుడికాడి కొమురయ్య శనివారం నారాయణ అజ్మీరా కవిత విద్యార్థులు పాల్గొన్నారు.

# కంట నీరు తెప్పించే

- భారత మాజీ ప్రధాని నిజాయితి



మేకార్తి దినపత్రిక, ప్రతినిధి

లాల్‌బహదూర్ శాస్త్రి దేశ ప్రధానమంత్రి అయిన తరువాత కూడా ఆయన కొడుకులు సిటీ బస్సుల్లోనే ప్రయాణించేవారు. కొందరు స్నేహితులు ఈ విషయంగా కొంచెం గేలిచేయడంతో, కారు కొనమని వాళ్ళు తండ్రి (శాస్త్రీ) మీద వొత్తిడి చేస్తే ఇష్టంలేకపోయినా, ఆయన అక్కడక్కడ అప్పులు చేసి ఒక ఫియట్‌కారు కొన్నారు. కారు కొనేందుకు చేసిన అప్పు ఇంకా 4600 రూపాయలుండగా శ్రీ శాస్త్రీ మరణించారు. ఈ విషయం దినపత్రికల్లో వచ్చిందట. దేశవ్యాప్తంగా శాస్త్రీ అభిమానులు,ఆయన భార్య శ్రీమతి లలితాశాస్త్రీకి మనీఆర్డర్ చేశారట,రెండు సంవత్సరాలపాటు ఆమె మనిఆర్డర్‌లు అందుకొన్నారట. కానీ ఆమె, డబ్బు పంపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలతో ఉత్తరం వ్రాస్తూ, డబ్బును కూడా వాపసు పంపించేసారట. మరో సందర్భంలో! లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రధానిగా ఉన్న సమయంలో వారి పెద్దకొడుకు హరికృష్ణశాస్త్రీ అశోక్ లేలాండ్ సంస్థలో ఉద్యోగం చేస్తుండేవారు, ఆ సంస్థవారు హరికృష్ణశాస్త్రీకి సీనియర్ జనరల్ మేనేజర్‌గా ప్రమోషన్ ఇచ్చారు. సంతోషించిన హరికృష్ణశాస్త్రీ మరుసటిరోజు, లాల్‌బహదూర్‌శాస్త్రీకి ఈ విషయం తెలిపారు, ఒక నిమిషం ఆలోచించి, "హరీ, ఆ సంస్థ, ఆకస్మాత్తుగా నీకెందుకు ప్రమోషన్ ఇచ్చిందో నేను ఊహించగలను. కొన్నిరోజుల తరువాత, ఆ కంపెనీవాళ్ళు ఏదో ఒక సహాయం చేయండని నా దగ్గరకు వస్తారు, నేను వారికాసహాయం చేస్తే దేశ ప్రజలు దానిని ఎలా అర్థం చేసుకుంటారో నాకు తెలుసు, నీకూ తెలుసు. పాలకుల యొక్క నిజాయితీని ప్రజలు శంకించేలాగా జీవించడానికి నేను వ్యతిరేకం. కాబట్టి నీవు వెంటనే ఆ సంస్థలో నీ ఉద్యోగానికి రాజీనామా చేయి, నేను ప్రధానిగా వున్నంతకాలమూ నీవు ఆ సంస్థలో ఉద్యోగం చేయడానికి వీలు లేదు" అన్నారట. అటువంటి వ్యక్తిత్వాన్ని నేటి వ్యవస్థలో చూస్తామా ? దేశ ప్రధాని కాకముందు లాల్‌బహదూర్‌శాస్త్రీ ఉత్తరప్రదేశ్‌లో అలహాబాద్ మునిసిపల్ ఎన్నికలలో గెలిచారు, దానితో సహజంగా "అలహాబాద్ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు"కు కూడా ట్రస్టీఅయ్యారు, అపుడు అక్కడ 'టాగూర్‌నగర్' అనే పేరుతో 1/2 ఎకరా భూమిని ప్లాట్లుగా విభజించి వేలానికి పెట్టారు, శాస్త్రీ వూళ్ళో లేని సమయంలో, ఆయన అంతరంగిక మిత్రుడొకాయన కమీషనర్‌ను కలిసి 'శాస్త్రీ'కి సొంత ఇల్లులేదు కాబట్టి ట్రస్టు సభ్యులందరూ ఒక్కో ప్లాటు దక్కించుకొనేలాగా ఒప్పించి, తనకు,శాస్త్రీకి ఒక్కో ప్లాటు సంపాదించగలిగాడు. ఆ విషయాన్ని శాస్త్రీ భార్య లలితా శాస్త్రీతో చెపితే "పోనీలెండి, అన్నయ్యగారూ, మీ ప్రయత్నం కారణంగా ఇన్నేళ్ళకు 'స్వంత ఇల్లు' అనే మా కల నెరవేరబోతుంది అని సంతోషించారట. రెండురోజుల తరువాత అలహాబాద్ తిరిగొచ్చిన శాస్త్రీకి ఈ విషయం తెలిసింది, ఆయన చాలా బాధపడ్డారు. తన ఆంతరంగిక మిత్రుడిని పిలిచి "నాకు ఈ విషయం తెలిసినప్పటినుండి రాత్రిళ్ళు నిద్రపట్టడం లేదు, మనం ప్రజాప్రతినిధులం, ప్రజలముందు నిజాయితీగా నిలవాల్సిన వాళ్ళం, నేను నా ప్లాటును వాపసు ఇచ్చేస్తున్నాను, మీరుకూడా వాపసు ఇచ్చేయండి లేదా రాజీనామాచేసి, సాధారణ పౌరుడిగా వేలంపాటలో పాల్గొని, కావాల్సి వుంటే ప్లాటును దక్కించుకోండి"అని చెప్పి ప్లాటును ట్రస్టుకే వాపసు ఇచ్చేసారట. జీవితాంతం స్వంత ఇల్లులేకుండానే జీవించారు దేశ ప్రధాని ఐన లాల్‌బహదూర్ శాస్త్రి ! ఇలాంటి వ్యక్తిత్వాలే జాతిని నిర్మిస్తాయి ! మిత్రులారా ఒక్కసారి ఆలోచించండి ప్రస్తుత రాజకీయ పార్టీల ఎవరు ఉన్నారు..చిన్న గల్లీ లీడర్ కూడా..కాంట్రాక్టర్లు గా మారుతున్న కాలానికి.. దొరికిన కాడికి దోచుకున్నరంట.. అసలు వీళ్ళను అనడం తప్పు మరవాల్సింది..మనమే ఓటు కు నోటు..తీసుకుని ఓటు వేస్తున్న మనమే.

# యువతకు ఆధునిక నైపుణ్యాలు, కార్మిక సంక్షేమం ప్రభుత్వ ప్రాధాన్యం





- బడ్జెట్ సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.మార్చ్ 10.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారి అధ్యక్షతన సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో మంగళవారం నిర్వహించిన బడ్జెట్ ప్రిపరేటరీ సమావేశానికి రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మిక, ఈఎస్ఐ మరియు ఉపాధి--శిక్షణ శాఖలకు సంబంధించిన బడ్జెట్ అవసరాలను మంత్రి వివరించారు. సంబంధిత శాఖల పనితీరును మరింత బలోపేతం చేయడానికి అవసరమైన నిధులను కేటాయించాలని ఆయన కోరారు. కార్మిక శాఖ కార్మికుల సంక్షేమం కోసం సమర్థవంతంగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు. కొత్త యుగ సాంకేతిక పరిజ్ఞానాలకు అనుగుణంగా యువతకు నైపుణ్యాలు అందించడం ఉపాధి--శిక్షణ శాఖకు ప్రాధాన్యతగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ల (ఆటిజం) ద్వారా యువతకు ఆధునిక పరిశ్రమలకు అవసరమైన కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నామని చెప్పారు. అలాగే, విదేశీ ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు ఆటిజంలో భాషా శిక్షణ కోర్సులను కూడా ప్రారంభిస్తున్నామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో విదేశీ నియామకాల విషయంలో ఇవి గేమ్ చేంజర్‌గా మారనున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఉపాధి--శిక్షణ శాఖ అధికారులు బడ్జెట్ అవసరాలు మరియు కొత్త ప్రతిపాదనల వివరాలను సమావేశంలో వివరించారు. ఈఎస్ఐ శాఖకు సంబంధించి కార్మికులకు (ఇన్సూరెడ్ పర్సన్స్ ) సమయానుకూలంగా, నాణ్యమైన వైద్య సేవలు మరియు మందులు అందించడం తమ మొదటి ప్రాధాన్యత అని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, కార్మిక శాఖ కమిషనర్ పామెలా సత్పతి, ఉపాధి మరియు శిక్షణ శాఖ డైరెక్టర్ మిస్ కాంతి వెస్లీ, టీజీఎండీసీ డైరెక్టర్ భావేష్ మిశ్రా, గనుల శాఖ కార్యదర్శి ఎన్. శ్రీధర్ మరియు కార్మిక--ఉపాధి శాఖకు చెందిన ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలి

- మెగా వైద్య శిబిరం కి అనూహ్యస్పందన
- మెగా వైద్య శిబిరం ప్రారంభించిన బోథ్ నియోజవర్గ ఇంచార్జి ఆడే గజేందర్



మేకార్తి దినపత్రిక, మార్చ్ 10 బోథ్

పట్టణ కేంద్రం లోని మార్కెట్ యార్డ్ లో బోథ్ గ్రామ సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్ ఆధ్వర్యం లో ఏ ఆర్ కె అదిలాబాద్ వారి సహకారం తో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరం ను బోథ్ నియోజ వర్గ ఇంచార్జీ ఆడే గజేందర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలి అని ఆరోగ్యమే మహా బలం అన్నారు మరియు ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా అభినందనీయం అని పేద,మధ్యతరగతి వారు జిల్లా కేంద్రం కి వెళ్ళి పెద్ద పెద్ద ఖర్చు పెట్టుకొనే స్తోమత లేదని ఇలా ఉచిత మెగా వైద్య శిబిరాలు ఉపయోగ పడుతుంది అని తెలిపారు అలాగే ఇలా ఎవరికి అయినా పేద,మధ్య తరగతి కుటుంబాలు కి మెరుగైన వైద్య కోసం నేను ఎల్లపుడు సహకారం అందిస్తా అని తెలిపారు ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం లో గౌరవ ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో లక్షల ఎల్ ఓ సి చెక్కులు మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు ఇస్తున్నాం అని తెలిపారు ప్రతి పేద,మధ్య తరగతి వారికి వైద్యం కొరకు నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటా అని తెలిపారు అలాగే ఇంత పెద్ద మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు బోథ్ గ్రామ సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్ కి మరియు ఏ ఆర్ కె వైద్య బృందం కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఇలాంటి వైద్య శిబిరాలు ఇంకా నిర్వహించి పేద,మధ్య తరగతి వారికి సహాయం అందించాలి అని కోరారు ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్ మరియు ఏ ఆర్ కే ఆసుపత్రి వైద్యులు సిబ్బంది స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉప సర్పంచ్ సన్నీ రెడ్డి,బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్లరాజుయాదవ్, నాయకులు నరసింహ దాస్,చట్లఉమేష్ నాగేందర్,అబ్రార్, రహీముద్దీన్,ఎసాకిర్,అచ్యుతనందరెడ్డి. వినయ్ రెడ్డి,ఉమేష్,యూసఫ్,తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు మేతగా వరిపంట

**- వాటర్ ట్యాంకర్ తో పంటకు నిరందిస్తున్న రైతులు**



మేకార్తి దినపత్రిక, మార్చ్ 10 ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో భూగర్భజలాలు అడుగంటి పోవడంతో నీరు లేక పంటపొలాలు ఎండుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.పొట్టదశలో ఉన్న వరి పంట పొలాలను కాపాడుకోవడానికి వాటర్ ట్యాంకర్ తో పంటకు నిరందిస్తున్నారు. కొందరు రైతులు నీరు లేక పోవడంతో చేసేదేమీలేక పంట పొలాలను పశువులకు మేతగా వదిలిపెట్టారు.రుద్రంగి లో అచ్చయ్య కుంట చెరువు,బతుకమ్మ కుంట చెరువు,నాగరం చెరువు,సురమ్మ చెరువు ఉన్నప్పటికీ వాటిలో నీరు లేకపోవడంతో భూగర్భజలాలు అడుగంటి పోయాయి.అలాగే వర్షాలు కూడా ఎక్కువగా పడలేదని రైతులు అంటున్నారు.కనీసం కాళేశ్వరం ఎల్లంపల్లి నీటితో నైనా పంటను కాపాడుకుందాం అనుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి నీటిని విడుదల చేయలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.పంటలు ఎండిన తర్వాత నిరందించి ఎం లాభం అని రైతులు ప్రశ్నిస్తున్నారు.అదే నీటి విడుదల జనవరి నెలలో చేసి ఉంటే పంటలు ఎండకపోవునని అన్నారు.జనవరి నెలలోనే చేరువులన్ని కాళేశ్వరం నీటితో నింపి ఉంటే భూగర్భజలాలు పెరిగి రైతులకు ఇంతటి నష్టం జరగకపోవునని అన్నారు.ఇప్పటికైనా త్వరగా నీటిని విడుదల చేస్తే మిగిలిన పంటనైన రైతులు కపడుకుంటామని రైతులు అంటున్నారు.

# యాదాద్రి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం...

# తల్లి, ఇద్దరు కుమారులు మృతి



మేకార్తి దినపత్రిక, మార్చ్

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. డీసీఎం వ్యాన్ అతివేగంగా వచ్చి ఆటోను ఢీకొట్టడంతో తల్లి, ఇద్దరు కుమారులు మృతి చెందారు. ఈ విషాద ఘటన భువనగిరి మండలం వడపర్తి గ్రామ శివారులో సోమవారం సాయంత్రం జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బీఎన్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన డొంకెన కేతమ్మ (56) కిరాణా దుకాణం నిర్వహిస్తుండగా, ఆమె భర్త శ్రీనివాస్ గీత వృత్తి చేస్తున్నారు. వీరికి కుమారులు నరేశ్ (35), ఉమేశ్, సురేశ్ (28) ఉన్నారు.నరేశ్‌కు మూర్ఛవ్యాధి ఉండటంతో ఇంటి వద్దే ఉండేవాడు. సురేశ్ ఆర్టీసీలో ఒప్పంద డ్రైవర్‌గా పని చేస్తూ ఖాళీ సమయంలో సొంత ఆటో కూడా నడిపేవాడు.సోమవారం మధ్యాహ్నం తల్లి కేతమ్మ, కుమారులు నరేశ్, సురేశ్ కలిసి కిరాణా సరకులు తెచ్చేందుకు ఆటోలో భువనగిరికి వెళ్లి సాయంత్రం తిరిగి వస్తున్నారు.ఈ క్రమంలో భువనగిరి నుంచి బీఎన్ తిమ్మాపూర్ వైపు వస్తుండగా అతివేగంగా వచ్చిన డీసీఎం వ్యాన్ ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టింది. అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన మరో డీసీఎం కూడా నియంత్రణ కోల్పోయి ముందున్న వ్యాన్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఆటో నడుపుతున్న సురేశ్, అతని అన్న నరేశ్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలపాలైన కేతమ్మను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆమె కూడా మృతి చెందారు.ప్రమాదం అనంతరం వ్యాన్ల డ్రైవర్లు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనాస్థలాన్ని డీఎస్పీ రవీందర్, గ్రామీణ సీఐ చంద్రబాబు పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు.

# వివేకానంద స్కూల్‌లో మ్యాజిక్, మిమిక్రీ ప్రదర్శన.



మే కార్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇన్చార్జ్ తాళ్ల రవీందర్ రెడ్డి మార్చి 10

సిద్దిపేట: వివేకానంద పాఠశాలలో మంగళవారం రోజున మ్యాజిక్, మాట్లాడే బొమ్మ (వెంట్రిలోక్విజం) మరియు మిమిక్రీ ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రముఖ మిమిక్రీ, మ్యాజిక్ కళాకారుడు మిమిక్రీ రమేష్ విద్యార్థులకు వినోదంతో పాటు సందేశాత్మక ప్రదర్శన ఇచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ యాల్ల .భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ 64 కళల్లో మ్యాజిక్, మిమిక్రీ కూడా ఒక ముఖ్యమైన కళ అని, విద్యార్థులు చదువుతో పాటు కళలను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.అనంతరం పాఠశాల యాజమాన్యం మిమిక్రీ రమేష్‌ను శాలువాతో సన్మానించి మెమెంటో అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ లిఖిత, ఉపాధ్యాయునులు వాణీశ్రీ, రత్నమాల , కావేరి దేవిక భరతమాత,ఫిర్దోజ్,మానుష విద్యార్థులు పాల్గొన్నారు.

# "ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక "




మేకార్తి దినపత్రిక మార్చి 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జనగామ పోలీసుల ఆధ్వర్యంలో యువత డ్రగ్స్ వాడొద్దు, డ్రగ్స్ కు బానిస కావొద్దు అదేవిధంగా డ్రగ్స్ కి వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మన రాష్ట్రం లో మన అందరం కలిసి డ్రగ్స్ రహిత తెలంగాణ మన అందరి ధ్యేయం అనే నినాదం తో ముందుకు కొనసాగాలని అన్నారు .అదేవిధంగా మన రాష్ట్రంలో డ్రగ్స్ బారిన పడి అనేకమంది యువకులు ప్రాణాలు కోల్పోయారు ,అనేక కుటుంబాలు రోడ్డు పాలు అయినాయి అని గుర్తు చేశారు. అదేవిధంగా మన ప్రాంతాలలో మన పరిసరాలలో ఎవరైనా డ్రగ్స్ , కానీ గంజాయి కానీ విక్రయిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు ,మరీ ముఖ్యంగా యువత క్రీడల్లో రాణించాలి లేక చదువుల్లో రాణించాలి తప్ప డ్రగ్స్ మహమ్మారికి అలవాటు పడవద్దు అని యువతకు తెలిపారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన బొప్పా నర్సయ్య



మేకార్తి దినపత్రిక, మార్చి 10 ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా గూడెం గ్రామానికి చెందిన బొప్ప నరసయ్య ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .ప్రధాన కార్యదర్శిగా తోట ధర్మేందర్, ఉపాధ్యక్షులుగా కుక్కల దేవేందర్ ,మెంగని శ్రీనివాస్, కోశాధికారిగా ఆది లక్ష్మణ్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .ఇట్టి సమావేశంలో మాజీ మండల అధ్యక్షులు మెంగని రాజు, అన్ని గ్రామాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మెంగని మనోహర్ ,రాష్ట్ర నాయకులు శీలం స్వామి , జిలేల్లా మల్లేశం , బొప్ప శ్రీధర్, చెక్కపల్లి రాజు ,బండి ఎల్లం, కొండాపూర్ శ్రీనివాస్ ,బండి రాములు ,మొర్రెపల్లి సర్పంచ్ మెంగని శ్రీనివాస్, శీలం సుధాకర్ ,వరాల లక్ష్మీనారాయణ ,బొప్ప శంకర్, వరుస సత్యం ,దబ్బేడా రాములు, వరి లక్ష్మణ, బొప్ప విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్:



మేకార్తి దినపత్రిక మార్చి 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి ఆలయ ఆవరణలో పవిత్రమైన జమ్మి మొక్క నాటిన గ్రామ సర్పంచ్ గోకల సుమలత రంజిత్,ఉపసర్పంచ్ గడ్డం జలంధర్, మరియు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు.జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ తో కలిసి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో పవిత్రమైన జమ్మి మొక్కను నాటడం జరిగింది. మాజీ రాజ్యసభ సభ్యులు ప్రారంభించిన ఈ గొప్ప కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు గొప్ప ప్రేరణగా నిలుస్తోంది.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గ్రీన్ ఇండియా చాలెంజ్ అధ్యక్షులు గోపి మరియు జగిత్యాల జిల్లా గ్రీన్ ఇండియా చాలెంజ్ కోఆర్డినేటర్ నందు పాల్గొన్నారు.ప్రకృతిని కాపాడటం మన అందరి బాధ్యత అనే భావనతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీని వీడి

**- బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న సినియర్ కాంగ్రెస్ నేత నాగుల రాముగౌడ్**



మేకార్తి దినపత్రిక, మార్చ్ 10 ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీలో గత 20 సంవత్సరాలుగా కీలకంగా పని చేస్తున్న నాగుల రాము గౌడ్ ఇటీవల 27వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన విషయం అందరికీ తెలిసిందే. కాగా కాంగ్రెస్ పార్టీనీ వీడి ఈరోజు మంగళవారం వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహరావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకోని బిఆర్ఎస్ పార్టీలో చేరారు .ఈ సందర్భంగా పార్టీలో చేరిన రాముగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అబద్దాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోక కాలయాపన చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమని పార్టీలో చేరానని తెలిపారు. రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ అని ఆయన అన్నారు. వారి వెంట సీనియర్ నాయకులు గజనందరావు, నరాల దేవేందర్, మాజీ కౌన్సిలర్ గోలి మహేష్, నాయకులు పెద్ది రాజు, రాంపేల్లి రాంబాబు, మెండే రాజు, మణికంఠ, హరీష్, శివ తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక.

మేకార్తి దినపత్రిక మార్చి 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమం లో భాగంగా, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చేర్యాల మండలం ఆకునూరు గ్రామం తో పాటు, చేర్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పారిశుధ్యం మరియు మౌలిక వసతులపై సమీక్ష నిర్వహించారు. సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు మరియు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# మా నాయకుడు ఎక్కడ?

- విశారదన్ మహారాజ్ గారి ని వెంటనే విడుదల చేయాలి
- విశారదన్ మహారాజ్ ను వెంటనే మాకు చూపించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తాం
- ప్రశ్నించే గొంతును నొక్కాలని చూస్తే ఖబర్దార్
- బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఖ పరమేశ్వరి

మేకార్తి దినపత్రిక, మార్చ్ 10 ప్రతినిధి



ఖమ్మం వెలుగుమట్ల భూ బాధితుల కోసం రాజ్యాంగబద్దంగా చేస్తున్న శాంతి యుత నిరాహారదీక్ష డా. విశారదన్ మహారాజ్ మరియు జాగృతి సంఘం అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నిరాహార దీక్ష బగ్నం చేసి ఈరోజు(10.03.2026) తెల్లవారుజామున 5 గంటలకు పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి తీసుకెళ్లారు. కల్వకుంట్ల కవిత గారిని మాత్రం క్షేమంగా విడిచి పెట్టి మా నాయకుడు విశారదన్ మహారాజ్ గారిని ఇప్పటి వరకు పోలీస్ లు ఎక్కడుంచారో ఆచూకీ తెలుపడం లేదు.వెంటనే మానాయకుడు విశారదన్ మహారాజ్ గారిని విడుదల చేయాలి. బాధితుల పక్షాన శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్న అరెస్టు చేసి పోలీసులు తీసుకెళ్లడాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ, ఎస్సి ఎస్టీ -జేఏసీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం.బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం పోలీసుల తీరును ఖండిస్తున్నారు. మా నాయకుడు విశారదన్ఎ మహారాజ్ ను వెంటనే చూపించాలి. విడుదల చేయాలి. లేదంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమాలు మొదలవుతాయని అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ.

# నాగపూర్ ఉన్నత పాఠశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం.

మేకార్తి దినపత్రిక మార్చి 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం నాడు చేర్యాల మండల విద్యాశాఖ అధికారి బి నరేందర్ మండలంలోని నాగపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎలుకట్టే ఐలయ్యతో పాల్గొన్నారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రాంగణంలోని చెత్త చెదారాలను చెట్ల ఆకులను తీసివేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది టీ పద్మ, ఎస్ నిరుపమా, ఏ విజయ్ కుమార్, టి మనోజ్ కుమార్, జి ప్రకాష్ రెడ్డి, కే మాధవి, కే స్వర్ణ కుమార్, ఎస్ కనక లింగం, బి ధనలక్ష్మి, ఎండి ఉమర్, ఎసు స్వామి, బి మంజుల, సి ఆర్ పి రవీందర్ మొదలగు వారు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు ఘన సన్మానం

**– రైతు మిత్ర సంఘం ఆధ్వర్యంలో**



మేకార్తి దినపత్రిక, మార్చి, 10
వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో గల శ్రీ రాజరాజేశ్వర రైతు మిత్ర సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ ప్రజాప్రతినిధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ తో పాటు స్థానిక కౌన్సిలర్లను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. అభివృద్ధికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది: చైర్మన్ పుల్కం రాజు ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ రైతు మిత్ర సంఘం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంఘానికి సంబంధించిన విద్యుత్, నీటి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తాం. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో పట్టణంతో పాటు సంఘం అభివృద్ధికి నిధులు వెచ్చించి ముందుకు తీసుకెళ్తాం. ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తూ వేములవాడ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం.?రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం ?రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి, అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన గుర్తు చేశారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.?ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు.

## మస్కట్ లో బట్టోని తాళ్ళ యువకుడు మృతి



మేకార్తి దినపత్రిక మార్చి 10:
ఉపాధి కోసం విదేశం వెళ్లిన యువకుడు గుండె పోటుతో మృతి చెందాడు. ముస్తాబాద్ మండలంలోని బట్టోని తాళ్ల గ్రామానికి చెందిన రాగం ప్రశాంత్ (28) రెండేళ్ల క్రితం మస్కట్ వెళ్లాడు శనివారం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సోదరుడు ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపాడు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.చేతికి అందిన కొడుకు మరణం తల్లిదండ్రుల గుండె కూతగా మిగిలింది. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ ల అమలు కోసం అసెంబ్లీ సమావేశాల్లో ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడతాం – కేటీఆర్





మేకార్తి దినపత్రిక, మార్చ్ 10 ప్రతినిధి
కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారెంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేస్తున్న తీరును ఎండగట్టేందుకు... ఆరు గ్యారెంటీలకు ఇచ్చిన మాట ప్రకారం చట్టబద్ధత కల్పించేందుకు ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భారత రాష్ట్ర సమితి తరపున ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అధికారంలోకి రాగానే తొలి క్యాబినెట్ సమావేశంలోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ... ఆ హామీని, ఆ మాటను మరిచిపోయిందని కేటీఆర్ అన్నారు అందుకే ఆరు గ్యారెంటీ ల ద్వారా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ పార్టీ మోసాన్ని ఈ బిల్లు ద్వారా ఎండగడతామన్నారు. 6 గ్యారంటీలలో పేర్కొన్న మహిళలు, వృద్ధులు, వికలాంగులు, విద్యార్థులు, రైతన్నలు వంటి తెలంగాణ సబ్బండ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసం నేపథ్యంలో... ఆయా వర్గాల తరఫున ఈ ప్రవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు కేటీఆర్ తెలిపారు. రాహుల్ గాంధీతో సహా 6 గ్యారంటీలకు చట్టబద్ధత ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పెద్దలు కాంగ్రెస్ పార్టీ మోసాన్ని కూడా ఈ బిల్లు ద్వారా శాసనసభలో ఎండగడతామన్నారు. కాంగ్రెస్ పార్టీ సభ్యులు కూడా ఈ బిల్లుకు మద్దతు ఇచ్చి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ రోజు గోల్కొండ రిసార్ట్ లో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల ఉమ్మడి ఓరియంటేషన్ సమావేశం ముగిసిన అనంతరం పార్టీ సీనియర్ నేతలతో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియాతో మాట్లాడారు కేటీఆర్ మీడియా సమావేశంలోని ముఖ్యమైన అంశాలు ఈసారి కాంగ్రెస్ పెడుతున్న బడ్జెట్.. మూడవ బడ్జెట్. ఈసారి బడ్జెట్ సమావేశాలకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఇప్పటికే సగం ప్రభుత్వ పదవీ కాలం అయిపోయింది. హామీల అమలులో ప్రజలు ఇచ్చిన వ్యవధి అయిపోయింది. వారి హామీల అమలు వైఫల్యాన్ని మోసాన్ని ఎండగట్టేందుకు ఈ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం పైన ఈరోజు సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాల పైన ఈ అసెంబ్లీ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం పైన చర్చించాం.మా పార్టీ సీనియర్ నేతలు మధుసూదనాచారి, బండ ప్రకాష్, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రా రెడ్డి తదితరులు మాట్లాడారు.ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా అసెంబ్లీలో ఏ కమిటీలను వేయడం లేదు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీని మా పార్టీ నుంచి ద్రోహం చేసి పోయిన వ్యక్తికి ఇచ్చారు. ఒక్క సెలెక్ట్ కమిటీ లేదు, స్టాండింగ్ కమిటీ లేదు, పిటిషన్స్ కమిటీ లేదు. ఇలా డెప్యూటీ స్పీకర్ కూడా శాసనసభలో లేరు. కేవలం అనివార్యంగా శాసనసభ సమావేశాలను నడిపించాల్సి వస్తుంది కాబట్టి ప్రభుత్వం బలవంతంగా నడిపిస్తున్నది.రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ బుల్డోజర్లను పంపి ఇళ్లను కూలగొడుతున్న తీరుగానే శాసనసభలోనూ మంద బలంతో బుల్డోజర్ టాక్టిక్స్ ని ప్రయోగిస్తున్నది. శాసనసభ, శాసనమండలి సమావేశాల్లో అబద్ధాలను, అసత్యాలను పచ్చిగా మాట్లాడుతూ అంకెలను తారుమారు చేస్తూ శాసనసభ సమావేశాలను తూతూమంత్రంగా నిర్వహిస్తున్నది. ఆరు గ్యారెంటీలకు మొదటి క్యాబినెట్ సమావేశంలోనే నిర్ణయం తీసుకొని చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. కానీ రెండున్నర సంవత్సరాల తర్వాత కూడా చట్టబద్ధత పక్కన పెట్టి కనీసం అమలు కూడా చేయడం లేదు. అందుకే ఈ సమావేశాల్లో ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లును మా పార్టీ తరపున తీసుకురావడానికి ప్రయత్నం చేస్తాం.మేము పెట్టే ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లుకి మద్దతు ఇవ్వాలని మేము కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేస్తున్నాము. ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి అసెంబ్లీలో నాటకాలు ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలంగా నిలదీయడం కోసమే ఈరోజు ఈ సమావేశాన్ని మా పార్టీ ఏర్పాటు చేసుకున్నది. రాహుల్ గాంధీకి వెయ్యి కోట్లు ఇస్తామని చెప్తున్న రేవంత్ రెడ్డి రైతన్నలకు ఇవ్వాల్సిన రైతు బంధును మాత్రం పక్కన పెట్టాడు. ఖమ్మంలో ప్రభుత్వ దాష్టీకం వల్ల ఇళ్లు కోల్పోయిన ఖమ్మం వెలుగుమట్ల తరపున, మూసీ బాధితుల తరపున, పేద దళిత గిరిజన ప్రజల కోసం ఈ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం.రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ పైన ప్రభుత్వాన్ని నిలదీస్తాం.
అసెంబ్లీలో ప్రభుత్వం చేస్తున్న అంకెల గారడీని, లేని అప్పులను ఉన్నవిగా చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అబద్ధాలను అంకెలతో సహా ఎండగట్టాలని ఈరోజు జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నాం. ఈ బడ్జెట్ సమావేశాల సందర్భంగా దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ వర్గాలకు ఇస్తామన్న నిధులు ఎందుకు కేటాయించలేదో నిలదీస్తాం. దీంతోపాటు ఆయా వర్గాలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీ పైన ప్రభుత్వాన్ని నిలదీస్తాం. ఈరోజు జరిగిన సమావేశాల మాదిరి భవిష్యత్తులోనూ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తాం. శాసనమండలి, శాసనసభ మధ్య మా పార్టీ సమన్వయం కోసం మరిన్ని కార్యక్రమాలు చేసుకొని ప్రభుత్వాన్ని నిలదీస్తాం.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు, 420 హామీల అమలుకు డబ్బులు లేవని చెప్తున్నది. రైతన్నలకు, మహిళలకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలకు డబ్బులు లేవని చెప్తున్నది. కానీ వీటన్నింటినీ పక్కన పెట్టి మూసీ పేరుతో అవినీతి కార్యక్రమానికి తెరలేపింది. అందుకే దాన్ని వ్యతిరేకిస్తున్నాం. మేము మూసీ సుందరీకరణకు వ్యతిరేకం కాదు. కానీ ఒకవైపు డబ్బులు లేవు, అప్పులయ్యాయని చెబుతూనే మూసీలో లక్షన్నర కోట్ల రూపాయల అవినీతితో లక్షలాది మంది ఇళ్లను కూలగొట్టడాన్ని మాత్రమే తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం.రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళన చేయడం లేదు, కేవలం ఢిల్లీకి డబ్బులు పంపించడం కోసమే మూసీ ప్రాజెక్టును చేపడుతున్నాడు. మేము మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు, మూసీలో జరిగే లక్షల కోట్ల రూపాయల అవినీతికి వ్యతిరేకం. మధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్‌ను జీరో వ్యాల్యూ చేయడం కాదు, అసలు జీరో వ్యాల్యూ ఎవరికైనా ఉన్నది అంటే అది రేవంత్ రెడ్డికే. రేవంత్ రెడ్డి మాటలకు ముమ్మాటికీ జీరో విలువ ఉన్నది.రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నాడో ఆయనకే తెలియదు, తాను తీసుకున్న నిర్ణయాలు కూడా తనకే తెలియదని చెప్తున్నాడు. డే ఎకానమీని నాశనం చేసిన వ్యక్తి నైట్ ఎకానమీ గురించి మాట్లాడుతున్నాడు. రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారింది. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా రాహుల్ బంధు పథకాన్ని పక్కన పెట్టి రైతు బంధు కార్యక్రమాన్ని చేపట్టాలి.రెండున్నర సంవత్సరాలలో ఒక్క ఇల్లు అయినా కాంగ్రెస్ పార్టీ కట్టింది అంటే నేను రాజీనామా చేస్తానని చెప్పాను, దానికి నేను ఇంకా కట్టుబడి ఉన్నాను. మేము కట్టిన ఫ్లైఓవర్లు, ఇళ్లు, ప్రాజెక్టులకు రంగులు పూసి మావి అని కాంగ్రెస్ పార్టీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు.

## కేంద్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ సంస్థలు/గ్రామీణ స్థానిక సంస్థలకు 14వ ఆర్థిక సంఘం నిధులు.

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.మార్చ్ 10.




రూ.5,060 కోట్లు విడుదల చేసింది. 15వ ఆర్థిక సంఘం తెలంగాణకు రూ.9,050 కోట్లు నిధులను కేటాయించింది. రెండు ఆర్థిక సంఘాల కింద కలిపి రూ.14,110 కోట్లను తెలంగాణకు కేటాయించింది.14 వ ఆర్థిక సంఘం లో ?5,060 కోట్లు.. 15 వ ఆర్థిక సంఘం లో ?6,051 కోట్లు.. ఈ మొత్తం కలిపి ?11,111 కోట్లు 31 డిసెంబర్, 2025 నాటికి విడుదలయ్యాయి. తాజాగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత తెలంగాణకు ఇప్పటివరకు మూడు విడతల్లో రూ.1,034.42 కోట్లను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది.
గ్రామీణ స్థానిక సంస్థలు తమ యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పిస్తే మిగిలిన నిధులను కూడా విడుదల చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది.

# సుల్తానాబాద్ లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

మేకార్తి దినపత్రిక, మర్చి 10
విజయ్ మోహన్ రెడ్డి కరీంనగర్ రూరల్ రిపోర్టర్






ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ బస్టాండ్ ఆవరణలో మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పరిసరాల పరిశుభ్రత శానిటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు..
ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ..
ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలందరూ బాగస్వాములు కావాలని కోరారు. పరిశుభ్రత పారిశుద్ధ్యం, ఆరోగ్యం తదితర అంశాలపై ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ బోల్తా పలువురు గాయాలు

మేకార్తి దినపత్రిక, మార్చ్ 10 ఇల్లంతకుంట మండల రిపోర్టర్ ఎల్ రాజు

ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూరు గ్రామంలో పోచమ్మ గుడి మూలమలుపు వద్ద ఇసుక ట్రాక్టర్ బోల్తా పలువురు గాయాలు ఇంకా వివరాలు తెలవల్సింది



PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com